www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
శనివారం | 15 | ఆగస్టు | 2026 | పేజీలు: 08

# ప్రజల దరికి సంక్షేమ ఫలాలు

### అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమం కొరకు అనేక పథకాలు సంక్షేమ ఫలాలు అందుబాటులో ఉన్నాయని వాటన్నింటినీ దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకు శుక్రవారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం నుంచి అందించే రాయితీలను అందేలా కృషి ..మిగతా 2లో



# భక్తులకు అసౌకర్యం కల్గించొద్దు

- నిజాయితీగా పనిచేసి భక్తుల మన్ననలు పొందండి
- శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్ గా బొబ్బిళ్ల మురళి ప్రమాణస్వీకారం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభం వేదమశీత్రాలతో ఆలయ అర్చకులు, దేవాలయ పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, స్థానిక నాయకుల సమక్షంలో దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మి దేవాలయ నూతన చైర్మన్ గా నియామకమైన బొబ్బిళ్ళ మురళి, దేవాలయ ధర్మకర్తలు వరకాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గూగులోతు అరుణ నాయక్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేవుడి విషయంలో నిజాయితీగా పని చేస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. నిజాయితీగా పని చేయండి మీ సమస్యలను తాను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ..మిగతా 2లో

# పాఠశాలకు వన్నె తేవాలి

### మెరుగైన సౌకర్యాల కల్పన

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, అక్షిత బ్యూరో :** జిల్లాలోని పిఎం శ్రీ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న కేంద్ర నిధులను నిబంధనల ప్రకారం సక్రమంగా వినియోగించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అన్ని పి.ఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ పాఠశాలల్లో కేంద్ర నిధుల వినియోగం, అభివృద్ధి ..మిగతా 2లో

# రైతు సేవే పరమావధి కావాలి

### ప్యాక్స్ కొత్త పాలకవర్గానికి ఎమ్మెల్యే హితవు



**మానకొండూర్, అక్షిత న్యూస్ :** రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల పాలకవర్గాల పరమావధి కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చైర్మన్ గా ఒగ్గు దామోదర్, డైరెక్టర్లుగా చెట్టి రాజు, నూనె రాజేందర్ ..మిగతా 2లో



# మతాల చిచ్చుతో బీజేపీ పాలన

- బీజేపీ..ఖర్గేని అవమానించిందని సత్యాగ్రహ దీక్ష
- దళిత వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలి
- సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లి ఖార్జున్ ఖర్గేను అవమానించిన బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని డిసిసి అధ్యక్షుడు ..మిగతా 2లో

## ప్రజల దరికి సంక్షేమ ఫలాలు

**మొదటి పేజీ తరువాయి...**

చేయడంలో ఆయా మండలాల్లో భవిత నూతన బిల్డింగ్ లను రాష్ట్రంలోనే ప్రత్యేకత సంతరించుకునే విధంగా వాటి నిర్మాణాలను పూర్తి చేయడం భవిత కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను నిరంతరం పరిశీలించడం తదితర అంశాలు నా వృత్తి ధర్మంలో ఖమ్మం జిల్లాలో సంతృప్తి నిచ్చే అంశంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి దశలో భవిత కేంద్రాల ద్వారా వివిధ థెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని పాఠశాల పరిధిలో పలు పథకాలు వర్తిస్తున్నాయని వాటన్నిటిని పకడ్బందీగా అర్హులకు అందేలా పర్యవేక్షిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం దివ్యాంగ పిల్లల తల్లిదండ్రుల నుంచి పలు వినతి పత్రాలను స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి సదానందం జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బాజోజు ప్రవీణ్ కుమార్ క్వాలిటీ కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి అర్బన్ ఎంఈఓ శైలజ లక్ష్మి డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా. వేణుమాధవ్ సీనియర్ పీడియాట్రిషన్ డా. చేతన్ జిల్లా సంక్షేమ శాఖ ప్రొటెక్షన్ ఆఫీసర్ సఖి టీం జిల్లా బాధ్యులు దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు స్పెషల్ ఎడ్యుకేటర్లు ఐఇఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కల్గించొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

మోగదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బురాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కౌన్సిలర్లు, నాయకులు, దేవాలయ సిబ్బంది, వ్యాపార ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతు సేవే పరమావధి కావాలి



**మొదటి పేజీ తరువాయి...**

కట్ట స్వరూప, అద్దంకి నర్సింగం, గంగాధర రామచంద్రం,కెడిక అపర్ణ, బైర రాజేందర్, తుమ్మ సుధాకర్ రెడ్డి, మాషం శంకర్, లింగాల రామవ్వ, కొమ్మెర తిరుపతి, కుక్కల రాములు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన సేవలు, సహకారం సకాలంలో అందేలా పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకార సంఘాలు మరింతగా దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు రైతు సేవలో తరించాలని, సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.

**"విధేయతకే పెద్దపీట"**

కాంగ్రెస్ పార్టీలో విధేయత, నిబద్ధతతో పనిచేసిన వారికే పదవులు దక్కుతున్నాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇందుకు ఒగ్గు దామోదర్ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ముడుపులు తీసుకుని నామినేటెడ్ పదవులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. డబ్బుతో పదవులు దక్కించుకోవచ్చనే భ్రమలు వీడి పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, అప్పుడే అధిష్టానం గుర్తించి పదవులు కట్టబెడుతుందన్నారు. పార్టీలో ఉంటూనే వెనకాల గోతులు తీసే వారిపట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.



# పాఠశాలకు వన్నె తేవాలి

**మొదటి పేజీ తరువాయి...**

పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పి.ఎం.శ్రీ ద్వారా పాఠశాలలకు అందిన నిధులను పాఠశాల అవసరాలకు అనుగుణంగా వినియోగించి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచేలా పిఎం.శ్రీ పాఠశాలలను అభివృద్ధి చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులను వచ్చే వారంలోపు పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలల్లో డ్రైనేజీ, గేట్లు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, లైట్లు, ర్యాంపులు తదితర సౌకర్యాల్లో చిన్నపాటి లోపాలు కూడా లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా బాలికల మరుగుదొడ్లలో తలుపులు, లైట్లు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లోని అన్ని ఫ్యాన్లు పనిచేసేలా చూడాలని సూచించారు. దెబ్బతిన్న తలుపులు, కిటికీలు, ర్యాంపులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పిఎం.శ్రీ పాఠశాలలకు నిధుల విషయంలో ఎలాంటి సమస్య లేదు. కేవలం నిధులు ఖర్చు చేసినట్లు చూపించడం కాకుండా, వాటి వినియోగంతో పాఠశాలల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు తీసుకోవాలి" అని కలెక్టర్ అన్నారు. త్వరలో పిఎం . శ్రీ పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించనున్నట్లు ఆమె తెలిపారు. వచ్చే వారం నుంచి తన పర్యటనల్లో పీఎం శ్రీ పాఠశాలలకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రధానోపాధ్యాయులు పాఠశాల వారీగా అవసరాలను ముందుగానే గుర్తించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఖర్చుల వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలి**

పిఎంశ్రీ నిధులతో చేపట్టిన ప్రతి పనికి సంబంధించిన ఖర్చుల వివరాలను పాఠశాల రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మరమ్మతు పనులకు ముందు, పనులు పూర్తయిన తర్వాత ఫొటోలు తీసి, వాటితో పాటు తేదీ, జీపీఎస్ కోఆర్డినేట్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన ఫైళ్లలో కూడా బిఫోర్-- ఆఫ్టర్ ఫొటోలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

విద్యార్థులకు అందిస్తున్న స్వీయ రక్షణ శిక్షణను కేవలం నిధుల వినియోగం కోసం నిర్వహించే కార్యక్రమంగావి చూడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు వాస్తవంగా స్వీయ రక్షణ నైపుణ్యాలు అందుతున్నాయా లేదా పరిశీలించాలని, శిక్షణా సామగ్రి, ఇతర వసతులను సమర్థవంతంగా వినియోగించి కార్యక్రమాన్ని ప్రయోజనకరంగా నిర్వహించాలని సూచించారు.

పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు పరస్పరం తమ అనుభవాలు, ఉత్తమ విధానాలను పంచుకుని, ఒక పాఠశాలలో విజయవంతమైన కార్యక్రమాలను ఇతర పాఠశాలల్లోనూ అమలు చేసేలా సహకారం పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని తదితరులు పాల్గొన్నారు.

# మతాల చిచ్చుతో బీజేపీ పాలన

**మొదటి పేజీ తరువాయి...**



గుడిపాటి నరసయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఏఐసీసీ పిలుపు మేరకు సత్యాగ్రహ దీక్షను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆ ప్రాంతాన్ని నీటితో శుద్ధి చేయాలంటూ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన పిలుపును ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక దళిత నాయకుడు కార్యక్రమానికి హాజరైనందుకే ఆ ప్రాంతాన్ని అపవిత్రమైందని భావించడం దళితులను అవమానించడమేనని ఆరోపించారు. దళితులు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీ ఏదైనా ఉంటే అది బీజేపీ నేనని అన్నారు. మైనారిటీ వర్గాలకు కూడా బీజేపీ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. హిందువుల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మల్లికార్జున ఖర్గే పేద కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ఏఐసీసీ అధ్యక్షుడి స్థాయికి చేరుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళిత,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ అని పేర్కొన్నారు. సోనియాగాంధీ,రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దళిత,బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని అన్నారు. ఖర్గేను అవమానించేలా వ్యవహరించిన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వెంటనే ఆయనకు, దేశంలోని దళిత వర్గాలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్షలు,నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌరుడు ఈ ఘటనను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న,జిల్లా యువజన అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్,పట్టణ మాజీ అధ్యక్షుడు అంజద్ అలీ,స్థానిక కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన 'సాగు'తున్న కల్వర్టు పనులు

### అసంపూర్తిగా ఉన్న పనులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలు

### పట్టించుకోని కూడా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు



**కాజీపేట అక్షిత ప్రతినిధి:** కాజీపేట నుండి సోమిడికి వెళ్లే ప్రధాన రహదారిలో చేపట్టిన కల్వర్టు పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్మాణ పనులు కొన్ని నెలలుగా అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి మూసివేయడంతో ఉనికి చర్ల,సుబ్బయ్య పల్లె, టేకులగూడెం తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని



ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లే వారు సైతం అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు

#### మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ తో పనులకు అడ్డంకి

కల్వర్టు నిర్మాణ పనులకు మిషన్ భగీర పైప్ లైన్ అడ్డంకిగా ఉండడంతో పనులకు తీవ్ర జాప్యం జరుగుతుందని 'కూడా 'అధికారులు చెబుతున్నారు. వాటర్ పైప్ లైన్ వర్క్ పూర్తయితేనే గాని కల్వర్టు పనులు మొదలు కావని అధికారులు స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. దీంతో పనులు మరింత ఆలస్యం అవుతున్నాయి.

#### త్వరగా పనులు పూర్తి చేయాలని డిమాండ్

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతి నిధులు, అధికారులు చొరవ తీసుకొని పనులు త్వరగా అయ్యే విధంగా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని కల్వర్టు సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

నిర్మాణ పనులను వేగవంతం చేసి రహదారిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని వాహనదారులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజలకు అందుబాటులోకి వేడుక కన్వెన్షన్

### గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేడుక కన్వెన్షన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కన్వెన్షన్‌ను ప్రారంభించి, నిర్వాహకులు బొల్లంపల్లి వెంకట్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక





సౌకర్యాలతో వేడుక కన్వెన్షన్ ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. వివాహాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఈ కన్వెన్షన్ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ విజయవంతంగా కొనసాగాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు, కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆహ్వానితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘాపురం పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత దుస్తుల పంపిణీ

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం రాఘాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ రాఘాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి సీఆర్‌పీ సోమేశ్వర్, గ్రామ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయ లకావతు రాందన్ నాయక్ బృందం విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా



నాణ్యమైన విద్యను, సదుపాయాలను అందించాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి పేద విద్యార్థి భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. విద్యార్థులు ఈ ఉచిత వసతులను సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని" ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుపల్లి పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ

### ఐకెపి సీసీ తిరుపతయ్య



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట మండల పరిధిలోని చౌటపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా కుట్టించిన రెండు జతలు చొప్పున విద్యార్థులకు ఐకెపి మహిళా సమైక్య ద్వారా బట్టలు కుట్టి వారి కొలతల ప్రకారం తయారుచేసి శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఐకెపి సీసీ తిరుపతయ్య బట్టలు , రెండు జతల యూనిఫామ్స్ పంపిణీ చేశారు.

## సిరిసిల్లలో ఘనంగా తిరంగా ర్యాలీ



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో రైతులు, పట్టణ ప్రముఖులు, మహిళలు విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ చౌక్ నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ బతుకమ్మ ఘాట్ వరకు ఉత్సాహంగా సాగింది. జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ పాల్గొన్న ప్రజలు ర్యాలీని విజయవంతం చేశారు. ర్యాలీ సందర్భంగా పట్టణ ప్రధాన వీధులు త్రివర్ణ పతాకాలతో కళకళలాడాయి. దేశ సమైక్యత, అఖండతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగిడి మోహన్ రెడ్డి దుమాల శ్రీకాంత్ మాధవి అన్నపూర్ణ నాగుల శ్రీనివాస్ గుడ్ల విష్ణు రవి వైశాలి తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు శ్రీ సరస్వతి శిశుమందిరాలు

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** శిశుమందిర్ పాఠశాలలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను సందర్శించారు. నూతన ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, కౌన్సిలర్ లు గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, విఠల్, నరేష్, ఒడిసెల అర్జున్, సాత్విక్,ఈశ్వర్, మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి, నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్, తో పాటు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ నగర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 14:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం రూ.4.60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు, మరో రూ.1 లక్షతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ నగర్ కాలనీలోని డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అనంతరం భవాని నగర్ కాలనీలో నెలకొన్న పలు డ్రైనేజీ, రోడ్ల సమస్యలను కూడా స్థానికులతో కలిసి పరిశీలించారు. సమస్యలపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, డ్రైనేజీ, తాగునీరు, రోడ్లకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, స్థానిక కాలనీ అధ్యక్షుడు నెమలి రవి, సీతాల వీరస్వామి, నెమలి శ్రవణ్, చారి, సుధాకర్ రెడ్డి, కర్రె శంకర్, చంద్రకాంత్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్, అల్లాడి కృష్ణయాదవ్, దయాకర్ రెడ్డి, జబ్బార్, నాగరం బాబు, ఉస్మాన్, బెల్లం బక్కయ్య, శ్రవణ్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, శ్రీకాంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవే పరమ ధర్మం..!

### 145 మంది విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ



**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** నందిపేట్ మండలం వన్నెల్ (కే)గ్రామం సమాజ సేవకు నిదర్శనంగా నిలిచిన చిత్ర బండి రవి దంపతులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న హై స్కూల్ విద్యార్థులు ప్రైమరీ స్కూల్ విద్యార్థులు కలిపి 145 మంది నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ షూస్‌ను ఉచితంగా పంపిణీ చేసి ప్రశంసలు అందుకున్నారు. గత మూడు నెలల జీతాన్ని ఈ సేవా కార్యక్రమానికి వెచ్చించి విద్యార్థుల అవసరాన్ని తీర్చారు. ఈ సందర్భంగా రవి దంపతులు మాట్లాడుతూ, "పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడటమే మా కుటుంబానికి దక్కిన గొప్ప వరం" అని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు వారి సేవా భావాన్ని అభినందిస్తూ, విద్యార్థుల పట్ల చూపిన మానవత్వం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు.

## మడేలయ్య - సీతాలదేవి వార్లకు బోనం సమర్పణ

### పాల్గొన్న జీడబ్ల్యూఎంసి తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజక వర్గం వడ్డేపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో చెరువు కట్ట పై మడేలయ్య,సీతాలదేవి అమ్మవార్లకు బోనం సమర్పణ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్న స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రజక సంఘం సభ్యులు, వడ్డేపల్లి వాసులు, హన్మకొండ జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు యాదగిరి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు అశోక్, కార్యదర్శి రమేష్, రామరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతునికుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వాన రాసి రాములు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళగిరి సత్యం,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్,గోపాల్,బిట్టి సైదులు,వానరాశి రాములు, శివరాజ్, మహేష్,సురేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని ఆగస్టు 20న ఖమ్మంలో నిరసన

### కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ప్రదర్శన జయప్రదం చేయాలన్న టీ యూ సి ఐ




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** శుక్రవారం రోజు సత్తుపల్లి మునిసిపల్ కార్యాలయం ముందు టి యు సి ఐ అనుబంధ సంఘం ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామయ్య, టీ యూ సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలజీవోలను అమలు చేయకుండా కార్మికులను బానిసలుగాపనిచేయిస్తున్నారని ఆరోపించారు. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది కార్మికుల అవసరాల ఆధారిత వేతనంగా ఉండాలని టి యు సి ఐ డిమాండ్ చేస్తుంది.కార్మికుల జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలతో కూడిన మూడు యూనిట్ల ప్రామాణికతతో శ్రామిక కుటుంబాలను కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు, ఈనెల 20న జరిగే ధర్నాని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల వద్ద గ్రూప్ మీటింగులు, ప్రదర్శనలు, కరపత్రాల ద్వారా, విస్తృత ప్రచారం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది ఒక బిక్ష కాదని ప్రతి కార్మికుడు అర్థం చేసుకోవాలని చట్టపరమైన హక్కు ఆరోగ్యం పని సామర్థ్యం మరియు గౌరవంతో జీవించటానికి కార్మికులకి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధమైన కనీస వేతనాన్ని నిర్ణయించడానికి శాస్త్రీయ ప్రాతిపదికంగా ఉండాలని ప్రభుత్వాలు ఆ విధంగా కనీస వేతనాలను అమలు చేయాలని కోరారు.ప్రభుత్వాలు కార్మికులకు పెరిగిన ధరలకనుగుణంగా వారి వేతనాలు పెంచకుండా యజమానులకు అనుకూలంగా చట్టాలను అమలు చేస్తున్నారే తప్ప ఉత్పత్తికి మూల కారణమైన కార్మికుని శ్రమకు తగ్గ ప్రతిఫలం అందట్లేదని ఆరోపించారు.కావున ఈనెల 20న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో సంఘటిత అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రవి, రమేష్, ఏసోబు,సీతారాములు, కాంతమ్మ,యశోద,అనసూయ, సీత, వెంకటమ్మ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### నాగర్ కర్నూల్‌లో ఆగస్టు 15న డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ
### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుల చేతుల మీదుగా పంపిణీ
### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్న నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి అనుసంధానంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుల చేతుల మీదుగా లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా డిజిటల్ విధానాన్ని మరింత పటిష్టం చేయడంలో భాగంగా ఈ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఎం.పీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లు కలిగిన లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది, డిజిటల్ రేషన్ కార్డుల లబ్ధిదారులు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సదుపాయాలను పారదర్శకంగా, సులభతరంగా అందించడంతో పాటు, లబ్ధిదారుల వివరాలను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి హాజరయ్యే లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరానికి చేరుకోవాలని సూచించారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ఎస్ఐఆర్ తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**ముసాయిదా ఓటరు జాబితాపై బీఎల్ఓలకు సమగ్ర అవగాహన కల్పించాలి**

**అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించడమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**






**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం (ఐడీఓసీ)లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల స్థాయి ట్రైనర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని కి అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ముసాయిదా ఓటరు జాబితాను ఈ నెల 17వ తేదీన ప్రచురించనున్న నేపథ్యంలో, ఆ తర్వాత చేపట్టాల్సిన కార్యాచరణపై బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలకు) శిక్షణ అందించే మండల స్థాయి ట్రైనర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లాలోని 18 మంది మండల స్థాయి బీఎల్ఓ ట్రైనర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ తదుపరి దశలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముసాయిదా జాబితా ప్రచురణ తర్వాత బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన విధులు, నోటీసుల జారీ, పత్రాల స్వీకరణ, ధ్రువీకరణ, పత్రాల అప్‌లోడ్, ఛాయాచిత్రాల నమోదు, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణ, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తదుపరి కార్యాచరణను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మండల స్థాయి ట్రైనర్లకు ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం చేపట్టాల్సిన ప్రతి చర్యను పకడ్బందీగా నిర్వహించాలని, అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకుండా, అదే సమయంలో అనర్హమైన నమోదులకు అవకాశం లేకుండా నిబంధనల మేరకు సమగ్ర పరిశీలన జరపాలని సూచించారు.

జిల్లాలో ఇప్పటివరకు 84 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. అయితే తల్లిదండ్రుల పేర్లలో తప్పులు, వయస్సులో వ్యత్యాసాలు, ఇతర వివరాల్లో లోపాలు వంటి మొత్తం తొమ్మిది రకాల సమస్యలు ఉన్న సుమారు 1.02 లక్షల మంది ఓటర్లు ఇంకా ఉన్నారని వెల్లడించారు.

ఈ వివరాలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల వివరాలను నిబంధనల మేరకు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాలను పరిశీలించే సమయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలకు వెళ్లకుండా, అందుబాటులో ఉన్న ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఓటరు జాబితా అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన పత్రం కాబట్టి, దాని రూపకల్పనలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించిన ప్రతి వ్యక్తి పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. మ్యాపింగ్ వివరాలు సమర్పించని వారు, ఎన్యూమరేషన్ పత్రంలోని ఒక భాగాన్ని మాత్రమే పూర్తి చేసిన వారు కూడా ముసాయిదా జాబితాలో ఉంటారని వివరించారు.

అయితే అలాంటి ఓటర్లు తదుపరి ప్రక్రియలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధిత వ్యక్తులకు అవసరమైన సమాచారం అందించి, వారు నిబంధనల ప్రకారం పత్రాలు సమర్పించేలా బీఎల్ఓలు అవగాహన కల్పించాలని, మ్యాపింగ్ కాని ఓటర్లు లేదా ఎన్యూమరేషన్ వివరాల్లో లోపాలు ఉన్నవారు ప్రభుత్వం సూచించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో అర్హత కలిగిన ఏదైనా ఒక పత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

శిక్షణ అనంతరం బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి బీఎల్ఓ ట్రైనర్లు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నంబావి బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలంలోని వివేకానంద స్కూల్ విద్యార్థులతో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చిన్నంబావి మండలంలోని ప్రధాన వీధుల్లో నడిచారు. చిన్నంబావి చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు బయలుదేరి తిరిగి మళ్లీ అంబేద్కర్ విగ్రహం వరకు ట్రాక్టర్ ర్యాలీ విద్యార్థులతో చౌరస్తా వరకు సాగింది. చౌరస్తాలో జనగణమన జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య బీజేపీ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ ఎం లింగస్వామి కిరణ్ వెంకటస్వామి మండ్ల గోపాల్ ఎన్ బాలయ్య నాయుడు తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై చట్టరీత్యా చర్యలు

**జోగిపేట్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్**

**31 బైక్ లు, ఒక కారు, కలప దుంగలు స్వాధీనం**



**ఇచ్చోడ అక్షిత న్యూస్:** ఆసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవునీ, ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూ నిటీ కాంటాక్ట్ ల నిర్వహణ చేపడుతున్నామని ఇచ్చోడ సీఐ రమేష్, ఎస్ హెచ్ వో నరేష్ కుమార్ అన్నారు. అదిలాబాద్ జిల్లా ఇచ్చో డ మండలంలోని జోగిపేట్ గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఉదయం 6- 9 గంటల వరకు 50 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించినట్లు వారుతెలిపారు. సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 31 ద్విచక్ర వాహనాలు, ఒక కారుతో పాటు 10 వేల విలువ గల కలప దుంగ లు స్వాధీనం చేసుకున్నమని వారు స్పష్టం చేశారు. ఎలాంటి ధ్రువ పత్రాలు లేని 5 వాహనాలపై చట్ట పర మైన చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలి పారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే 8712659944 కి వాట్సప్ ద్వారా సంప్రదించా లని వారు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా, సత్ప్రవర్తనతో మెదగాలన్నారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరగడం, దొంగ వాహనాలను కొను గోలు చేయడం లాంటివి చేయవద్దని తెలిపారు. ఇది వరకే కేసులలో నమోదైన వారిపై సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని, మిగిలిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు శ్రీకాంత్, విక్రమ్, ఈశ్వర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం లోని ఆకునూరు గ్రామానికి చెందిన బత్తుల పద్మ (55) (కొత్త గొల్ల) ఈమె ఈనెల 8న తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా, పాము కాటుకు గురై సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పద్మ మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరై రోదనలు విలపించారు.

## ఫరూక్‌నగర్ సింగిల్ విండో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

**చైర్మన్‌గా చల్లా శ్రీకాంత్ రెడ్డి.. వైస్ చైర్మన్‌గా తుపాకుల శేఖర్**

**రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని చైర్మన్ వెల్లడి**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితర నేతలకు పాలకవర్గం కృతజ్ఞతలు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఫరూక్‌నగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్)కు నూతన పాలకవర్గం ఏర్పడింది. సింగిల్ విండో చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా తుపాకుల శేఖర్ ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు గురువారం షాద్‌నగర్‌లోని పిఏసిఎస్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా నాగి సాయిలు, జి. వినాయక్, ఎస్. లక్ష్మీకాంత్ రెడ్డి, లింగారం అమృత యాదయ్య, సి. రత్నమ్మ పెంటయ్య, ఎల్. రఘుగౌడ్, సి. శ్రీధర్ రెడ్డి, అంబటి విజయ్ కుమార్, దాస్య నాయక్, హైదర్ గోరి, వి. రాజేందర్ రెడ్డి తదితరులు నియమితులయ్యారు. దీంతో ఫరూక్‌నగర్ మండల సింగిల్ విండోకు నూతన పాలకవర్గం కొలువుదీరింది.

అసిస్టెంట్ రిజిస్ట్రార్ సి. సరస్వతమ్మ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పిఏసిఎస్ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేలా నూతన పాలకవర్గం సమష్టిగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సెక్రటరీ కె. రఘునందన్, కంప్యూటర్ ఆపరేటర్ ఎం. రమాదేవి, సిబ్బంది ఏ. బ్రహ్మం, పి. జంగయ్య, బి. హరికృష్ణ, ఎం.డి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ, రోడ్డు సౌకర్యం కల్పించాలి : పీడిఎస్యూ డిమాండ్



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** ఆసిఫాబాద్ మండలంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడిఎస్యూ) ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.ఏ.కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ 1992లో కళాశాలకు దాదాపు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించినప్పటికీ, ప్రస్తుతం కేవలం రెండున్నర ఎకరాలు మాత్రమే మిగిలి ఉన్నాయని, మిగతా స్థలాన్ని స్థానికులు ఆక్రమించుకున్నారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గుడి పేరుతో కూడా స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఆ స్థలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కళాశాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు బురదలో నడవాల్సి వస్తోందని, ప్రహరీ గోడ నిర్మాణం, రోడ్డు సౌకర్యం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని పీడిఎస్యూ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అయ్యుబ్ ఖాన్, మండల అధ్యక్షులు సమీర్, కార్యదర్శి జగజంపుల తరుణ్, నాయకులు శివ శంకర్, బౌరే వసంత్, కళాశాల కమిటీ కన్వీనర్ సాయి చరణ్, కో-కన్వీనర్లు టీ. రవి, సమీర్, సిరాజ్, చందన్, రత్నాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ ను సద్వినియోగం చేసుకోవాలి..

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్**

**బోరంచు శ్రీకాంత్ రెడ్డి**




**ఇచ్చోడ అక్షిత న్యూస్:** వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారం కోసం అదిలా బాద్ జిల్లా కలెక్టరేట్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్' (9490 900 800) సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యాల యంలో శుక్రవారం కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ కరపత్రాల ను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. భూమి, రెవె న్యూ సమస్యలు, రైతు భరోసా, పీఎం కిసాన్, కౌలు రైతుల గుర్తింపు, పంట రుణాలు, గ్రామీణ వ్యవసాయ పథకాలు, మానసిక ఒత్తిడి – ఆత్మహత్యల నివారణ, ఆదివాసి హక్కులు, పంటల బీమా, రైతు బీమా, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ విత్తనాలు, మార్కెట్ సమస్యలు, పంట నమో దు (క్రాప్ బుకింగ్), ఎన్.ఎఫ్. బి.ఎస్ (చీఖీదీూ), ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, ఉపాధి హామీ పథకం వంటి అన్ని రకాల వ్యవసాయ సంబం ధిత సమస్యల పరి ష్కారం కోసం ఈ హెల్ప్‌లైన్ ఎంతగానో దోహదపడు తుందని ఆయన తెలిపారు. సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9.00 నుండి సాయంత్రం 7.00 వరకు 9490 900 800 నంబర్‌కు కాల్ చేసి రైతులు తమ సమస్యలను పరి ష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రేడ్ సెక్రటరీ విఠల్, సూపర్ వైజర్ రాజ కిరణ్, సిబ్బంది స్వామి, హషన్, కౌన్సిలర్ సంజయ్ తదిత రులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**తాగునీటి నాణ్యతలో రాజీ వద్దు**

**లోపాలను తక్షణమే సరిచేయాలి**

**ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే నగరపాలక సంస్థ లక్ష్యం**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగర ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై ఇటీవల వెలువడిన వార్తలు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులతో కలిసి నగరానికి తాగునీటిని సరఫరా చేస్తున్న ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్‌లో జరుగుతున్న నీటి శుద్ధీకరణ ప్రక్రియ, ఫిల్టరేషన్ వ్యవస్థ, క్లోరినేషన్, నిల్వ ట్యాంకులు, శుద్ధి చేసిన నీటి నాణ్యతతో పాటు నగరానికి నీటి సరఫరా జరుగుతున్న విధానాన్ని మేయర్ స్వయంగా పరిశీలించారు.

ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రంగుమారిన, మడ్డితో కూడిన నీరు సరఫరా అవుతోందన్న ఫిర్యాదులను మేయర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని



సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన తాగునీటి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. ఫిల్టర్ బెడ్ నుంచి బయటకు వెళ్లే ప్రతి లీటర్ నీరు పూర్తిగా శుద్ధి చేయబడి, నిర్ణీత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి" అని అధికారులను ఆదేశించారు. నీటి శుద్ధీకరణలో ఉపయోగించే ఆలం, క్లోరిన్ తదితర రసాయనాలను అవసరమైన మోతాదులో వినియోగించాలని, ఫిల్టర్లను నిర్ణీత వ్యవధిలో శుభ్రపరచాలని సూచించారు. ఫిల్టర్ బెడ్‌లో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా నిర్వహణ సమస్యలు ఉంటే వాటిని యుద్ధ ప్రాతిపదికన గుర్తించి తక్షణమే సరిచేయాలని ఇంజినీరింగ్, వాటర్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తాగునీటి నమూనాలను సేకరించి క్రమం తప్పకుండా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అవసరమైన చోట పైప్‌లైన్ లీకేజీలు, కలుషిత నీరు కలిసే అవకాశాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

వర్షాకాలంలో నీటి కలుషితానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మేయర్ సూచించారు. ఫిల్టర్ బెడ్ నుంచి ప్రజల ఇంటి వరకు నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడం కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రథమ బాధ్యత అని, ఇకపై తాగునీటి నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. తాగునీటి సరఫరాపై ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ప్రజలు వెంటనే నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకురావాలని మేయర్ కోరారు.

ఈ తనిఖీలో మేయర్ వెంట కార్పొరేటర్లు మాసం గణేష్, ఏపీపీ చంద్ర, గాజా రమ శివరాం, భారీ అపర్ణ జితేందర్, ఎస్ఈ సంపత్ రావు, డీఈ దేవేందర్ రెడ్డి, ఏఈ రఘువర్ధన్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడీఓసీలో ప్రభుత్వ కార్యాలయాలపై

# కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

**కార్యాలయాల పరిశుభ్రత, సిబ్బంది హాజరు**

**రికార్డుల నిర్వహణపై క్షుణ్ణంగా పరిశీలన**

**వినియోగంలో లేని రికార్డులను నిబంధనల ప్రకారం తొలగించాలి..**

**అపరిశుభ్ర ప్రాంతాలను వెంటనే శుభ్రం చేయాలి**

**ట్రెజరీ ఆవరణలో అపరిశుభ్రత ప్రదేశంలో మొక్కలు నాటాలని ఆదేశం..**

**చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై డీఎంహెచ్ఓను ఆరా తీసిన కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, నిర్వహణ, పరిశుభ్రత, సిబ్బంది హాజరు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి ఐడీఓసీ భవనంలోని వివిధ అంతస్తుల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను విస్తృతంగా సందర్శించి, ప్రతి కార్యాలయంలో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.






కార్యాలయాల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు, నిర్లక్ష్యం కనిపిస్తే వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టం చేశారు.

ప్రభుత్వ కార్యాలయాలు కేవలం ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశాలే కాకుండా, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే కేంద్రాలని, అందువల్ల కార్యాలయాలు పరిశుభ్రంగా, క్రమబద్ధంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి శాఖాధికారిపై ఉందని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో జాప్యం లేకుండా సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరై బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.

తన ఆకస్మిక తనిఖీలను కలెక్టర్ ఐడీఓసీ గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ప్రధాన సమావేశ మందిరం నుంచి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఉన్న ఎస్‌బీఐ బ్యాంకు, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ), ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ విభాగాలను పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సాంకేతిక సదుపాయాలు, పరికరాల నిర్వహణ, అవసరమైన మౌలిక వసతులపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా భూగర్భ జిల్లా వనరుల విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్ల కార్యాలయాలను సందర్శించారు. ఆయా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఫైళ్ల నిర్వహణ, కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, పాత సామగ్రి తదితర అంశాలను పరిశీలించారు.

ఆకస్మిక తనిఖీ ద్వారా కార్యాలయాల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు, లోపాలను అక్కడికక్కడే గుర్తించి సరిదిద్దేందుకు కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, కార్యాలయాల నిర్వహణ, పరిశుభ్రత, సిబ్బంది పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో డిఆర్ఓ పాండు ఏవో చంద్రశేఖర్, పాటు వివిధ శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద కుటుంబాలకు లబ్ధి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంటిపులి వెంకటేష్



**కోదాడ అక్షిత ప్రతినిధి:** దళిత కుటుంబాలకు 60 శాతం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయడం అభినందనీయమని , మంత్రి ఉత్తం పద్మావతి రెడ్డి దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు అన్నారు. 560 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు కడు పేద దళిత కుటుంబాలకు 60 శాతం ఇండ్లు అందజేసిన సందర్భంగా లబ్ధిదారులు పాలాభిషేకం నిర్వహించినట్లు వారు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో లక్షల ఖర్చుతో చేసే ఇంటి నిర్మాణం పేదలకు ఫ్రీగా అందజేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగూరి గోపి ,మాలోతు చైతన్య నాయక్, ఏసు పాదం , జిల్లేపల్లి నాగేశ్వరరావు, వంటి పులి శ్రీనివాస్ ,కాంపాటి పుల్లయ్య ,కుడుముల శ్రీను, ఏర్పుల శ్రావణ్, సిద్దెల రాంబాబు ,పగిడిపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మండల ఇంచార్జ్ కొరివి శంకర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ గోపగోని ధర్మరాజు ఐలయ్య జల్లా లక్ష్మీనారాయణ సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ రేపాక లింగస్వామి గన్నెబోయిన మధు బిజెపి నాయకులు సురివి హరిబాబు రాపోలు రమేష్ సింగూ శంకర్ రెడ్డి మచ్చ మహేష్ భైరబోయిన రమేష్ ఐలాపురం అశోక్ ఏనూతుల సురేష్ పొట్టబత్తుల వెంకటేష్ చిన్నపాక స్వామి అశోక్ వీరముల సత్యనారాయణ గొరిగే గణేష్ మరియు రామన్నపేట జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ మదర్ తెరిసా హై స్కూల్ వివేకానంద హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయవాద ఐక్యతకి నిర్వచనం గా నిలిచారు

# సాగర్ నీటితో పందిర్లపల్లి చెరువు నింపాలి

### ఆర్డీఓ కార్యాలయ డిటీకీ వినతిపత్రం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి పందిర్లపల్లి చెరువుకు ఫీడల్ ఛానల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఒ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామ పందిర్లపల్లి చెరువులో రోజు రోజుకు నీటిమట్టం తగ్గిపోతున్నాయని చుట్టూ ప్రక్కల గ్రామాలు ఎటు 10 కిలోమీటర్ల దూరం వరకు భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయన్నారు దానితోపాటు ఇండ్లలో ఉన్న బోర్లు కూడా పొలాల్లో ఉన్న బోర్ల నీరు తగ్గడంతో బోర్లు ఆగి ఆగి నీరు పోస్తున్నాయన్నారు యాద్గారుపల్లి పందిర్లపల్లి చెరువుకు నాగర్జున సాగర్ ఎడమ కాలవకు గతంలో ఏడుకోట్ల తండా పక్కనుండి సాగునీరు వచ్చేటప్పుడు ఆ చెరువు నిండేదని నేడు ఆ ప్రాంతం మొత్తం రియల్ ఎస్టేట్ చేసి వ్యవసాయ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నారని రామచంద్రగూడెం, చైతన్య నగర్, రాంనగర్ వ్యవసాయ భూములు మొత్తం ఇండ్లుగా మారిపోయినాయని ఇప్పుడు అక్కడ నుంచి నీరు వచ్చే పరిస్థితి లేదు నేరుగా సాగర్ ఎడమకాల్వ ద్వారా యాద్గారుపల్లి పందిర్లపల్లి చెరువుకు ఫీడర్ చానల్ ఏర్పాటు చేసి అన్ని చెరువులతోపాటు ఈ చెరువును కూడా నింపవలసిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. 20రోజుల క్రితం తాగునీరు కోసం పాలేరు చెరువు నింపుటకు క్రిందికి నీటిని తీసుకొని పోయారన్నారు. ఫీడర్ చానల్ లేకనే చెరువులోకి నీటిని వదలలేదు ముఖ్యంగా అధికారులు చొరవ తీసుకొని వస్తున్న నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన ఫీడర్ ఛానల్ వేసి చెరువులో నీటిని నింపాలని లేనిపక్షంలో చెరువు కింద ఉన్న రైతులను అదేవిధంగా చుట్టుపక్కల నుండి ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున రైతు సంఘం ఆధ్వర్యంలోఆందోళన చేస్తామన్నారు కార్యక్రమంలో వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి యువజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బస్వర్ల పరమేష్, ఆకారపులోకేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్, మట్టయ్య, రాములు, శ్రీనివాసు, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## వెన్నచర్లలో చేయూత పెన్షన్ దరఖాస్తులపై గ్రామ సభ

### అర్హులైన ప్రతి ఒక్కరూ చేయూతకు దరఖాస్తు చేసుకోండి

### వెన్నచర్లకు రూ.50 లక్షల సీసీ రోడ్లు, ఐమాక్స్ లైట్లు

### మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో చేయూత పెన్షన్ లబ్ధిదారుల దరఖాస్తులు, అర్హతలపై గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సూర్యనారాయణమ్మ అధ్యక్షతన, గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతు చేయూత పెన్షన్‌కు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి. ముఖ్యంగా డయాలసిస్ చేయించుకుంటున్న వారు, ఒంటరి మహిళలు అర్హత మేరకు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు. దరఖాస్తులకు అవసరమైన ధ్రువపత్రాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పెన్షన్లు ఆలస్యం కావడానికి గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతినడమే కారణమని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ అందించి కుటుంబాలకు అండగా నిలుస్తుంది అని తెలిపారు. గ్రామంలో మరికొన్ని రోజుల్లో సుమారు రూ.50 లక్షల విలువైన సీసీ రోడ్ల పనులు మంజూరు కానున్నాయని, ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు కూడా త్వరలో చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బై రాముడు, వార్డు సభ్యులు ఇంతియాజ్, సుల్తానా బేగం, ఓర్సు నాగమ్మ, చిన్న సుల్తాన్, మద్దని పద్మ, అగరయ్య, వంగూరి రామ్ ప్రసాద్, వంగూరి చెన్నమ్మ, రామకృష్ణ, కోళ్ల సుదర్శన్, దేవరపాగ మంజుల, దేవరాజ్, వంగూరి స్వామి, కూర శివలీల, బాబు, ఏఈఓఎండీ పరిద్, గ్రామ నాయకులు జంగం పెద్ద నాగరాజు, వైద్య సిబ్బంది, గ్రామ మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతకు తిరంగా ర్యాలీ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటా జాతీయ జెండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ ఆధ్వర్యంలో శుక్రవారం తిరంగా ర్యాలీ ఫ్లై ఓవర్ నుండి రౌండ్ వరకు పట్టణ ప్రజలు విద్యార్థిని విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ మాట్లాడుతూ దేశ సమగ్రతకు సార్వభౌమాధికారానికి హాని పెట్టాలని కానీ విదేశీ సొమ్ముతో దేశంలో అరాచకం చేయాలని చూసే విచ్చిన్న శక్తులు ఎవరైనా సరే వారికి భారత ప్రభుత్వం దేశ యువత సరైన బుద్ధి చెబుతారన్నారు

కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు లక్ష్మీ నరసయ్య, బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, గోలి మధుసూదన్ రెడ్డి, హర్ ఘర్ తిరంగా కార్యక్రమ జిల్లా ఇన్చార్జ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహా, మిర్యాలగూడ ఒన్, టూ టౌన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బంటుగిరి, పెద్దబోయిన వెంకటేశ్వర్లు, కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, శ్రీకాంత్, సీనియర్ నాయకులు బంటు సైదులు రేపాల పురుషోత్తం రెడ్డి ఎడ్ల రమేష్, తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్ రెడ్డి, కొండేటి సరిత, చిలుకూరి రమాదేవి శ్యామ్, మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజ్, చిల్లంచర్ల అభి, బంటు యాదగిరి, గోనె కవితరెడ్డి, మండల సోములు, మంద శివ, మోదల అశోక్, మునగాల శివ, చిలుకూరి వెంకటేశ్వర్లు శశి పాల్గొన్నారు.